# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!



## ధరణితో ఎంతో మేలు..



ధరణి ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుంది. ధరణితో మా భూముల వివరాలు ఆన్‌లైన్‌లో కనిపిస్తున్నాయి. గతంలో ధరణి లేనప్పుడు మా ఊరిలోని భూములు ఒకరి పేరు మీది నుంచి మరొకరికి మాకు తెల్వకుండానే మారిపోయాయి. కానీ ఇప్పుడు పరిస్థితి అలా లేదు. ఎవరి పేరు మీద భూమి ఉన్నదో వారే తహసీల్ కార్యాలయానికి వెళ్లి బయోమెట్రిక్ ద్వారా వేలిముద్ర పెడితేనే వేరే వాళ్ల పేరు మీదకు మారుతుంది. మా భూములకు ఇంతకన్నా సెప్టీ ఎక్కడా ఉండదు.

**- యేలేటి గంగారెడ్డి, రైతు, ఆరెపల్లి,పాల్వంచ మండలం.**

## రైతులు రంది లేకుండా ఉన్నారు



గతంలో రెవెన్యూ రికార్డుల్లో తప్పులు చేస్తూ రైతులను మోసం చేసేటోళ్లు. ఇలా ఎంతోమంది రైతుల జీవితాలు ఆగమైపోయాయి. తెలంగాణ వచ్చిన తర్వాత ధరణి పోర్టల్ ద్వారా రైతులు రంది లేకుండా ఉన్నారు. ఏఅధికారితో సంబంధం లేకుండా అన్ని అధికారాలు మాకే కల్పించడంతో భూమి సేఫ్‌గా ఉన్నది. మా భూములను ఎవరూ దొంగ రిజిస్ట్రేషన్ చేసుకోరాదు.

**-వెల్మ మల్లారెడ్డి, రైతు, ఆరెపల్లి, పాల్వంచ మండలం**

## ధరణి తీసివేస్తే నష్టమే..



ధరణి తీసివేస్తే రైతులకు తీరని నష్టం కలుగుతుంది. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు రైతుల భూములకు రక్షణ లేకుండా పోయింది. వీఆర్వోలు, వీఆర్ఏలు ఇష్టమొచ్చినట్లు పేర్లు మార్చేవారు. వాళ్లచేతిలోనే మా భూముల వివరాలు ఉండేవి. అదే సాకుగా చూపి మా దగ్గరి నుంచి లంచం తీసుకునేవారు. సీఎం కేసీఆర్ వచ్చిన తర్వాత రైతుల ఇబ్బందులు చూసి ధరణి తీసుకువచ్చాడు. ధరణితో మా వేలిముద్ర లేకుండా భూ యజమానుల పేర్లు మారడం లేదు. ఇంత పక్కాగా ఉన్నది ధరణి. అది తీసివేస్తే నష్టమే.

**- నీరడి రాజయ్య, రైతు, అంచనూర్**

## పట్వారీ వ్యవస్థ మళ్లీ రావొద్దు



గ్రామాల్లో పట్వారీ వ్యవస్థ మళ్లీ రావొద్దు. గతంలో పహాణీల కోసం వీఆర్వోల చుట్టూ తిరిగే వాళ్లం. వాళ్లకు డబ్బులు ఇస్తేనే పహాణీలు ఇచ్చేవారు. భూమి ఒకరి పేరు మీద ఉంటే పహాణీలు మరొకరి పేరు మీద ఉంటాయి. రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగితిరిగి విసిగి పోయిన మా రైతులకు సీఎం కేసీఆర్ ధరణితో భరోసా ఇచ్చాడు. మా భూములకు భద్రత కల్పిస్తున్నాడు. కాంగ్రెస్ నాయకులు పట్వారీ వ్యవస్థను మళ్లీ తీసుకొస్తామని అంటున్నారు. వాళ్లు వస్తే రైతుల భూములు మాయమవుతాయి.

**- రాంపేట దేవరాజు,రైతు మాచారెడ్డి**

## కాంగ్రెస్‌కు అధికారం ఇవ్వొద్దు..



తెలంగాణను మళ్లీ కాంగ్రెస్, బీజేపీ నాయకులకు అప్పగించొద్దు. భూమి పేరు మీద కావాలంటే వీఆర్వోల చుట్టూ తిరగాల్సి వచ్చేది. ధరణి వచ్చిన తర్వాత రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేవు. రైతుబంధు డబ్బులు రైతుఖాతాలో పడుతున్నాయి. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉన్న రైతులను ఆగం చేయాలని చూస్తున్న కాంగ్రెస్‌కు అధికారం ఇవ్వొద్దు. రైతులంతా ఆలోచించాలి.

**- మెట్టు ప్రశాంత్ గౌడ్, రైతు, అంచనూరు**

## ధరణితో భద్రంగా భూములు



ధరణితో మా భూములు భద్రంగా ఉన్నయి. మా భూముల వివరాలను ఫోన్‌లో ఎప్పటికప్పుడు చూసుకుంటున్నాం. గతంలో ఆన్‌లైన్‌లో ఉండేవి కావు. ఇప్పుడు మా సర్వేనంబర్, గ్రామం పేరు ఉంటే ప్రపంచంలో ఎక్కడ ఉన్నా ధరణిలో మా భూములు కన్పిస్తున్నాయి. ఇంతకన్నా రైతులకు ఇంకా ఏం కావాలి. మళ్లీ పట్వారీ వ్యవస్థను తీసుకువస్తామన్న కాంగ్రెస్ నాయకులకు తగిన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఎంతో ఉన్నది. రైతుల భూములను భద్రంగా కాపాడుతున్న సీఎం కేసీఆర్ వెంటే రైతులందరూ ఉండాలి.

**-తప్ప లక్ష్మణ్,రైతు మాచారెడ్డి.**

# ధరణితోనే మా భూములు సేఫ్..

- **కాంగ్రెస్ వస్తే కాళ్లరిగేలా తిరుగుడే**
- **పటేల్, పట్వారీ వ్యవస్థతో రికార్డులన్నీ అస్తవ్యస్తమవుతాయి..**
- **దళారులదే రాజ్యమవుతుంది..**
- **ఆగమాగం ఓటేసి కాంగ్రెస్‌ను రానివ్వం..**
- **ధైర్యమిచ్చే ధరణిని పోనివ్వం..**

**ధరణి రైతుల** భూములకు రక్షణ కవచం. రైతుబంధుకు ప్రయోజనకారి. సీఎం కేసీఆర్ తీసుకువచ్చిన ధరణి పోర్టల్‌తోనే రైతుల భూములు సేఫ్‌గా ఉంటున్నాయి. అలాంటి ధరణి పోర్టల్‌ను కాంగ్రెస్ నేతలు తీసేస్తామని చెబుతూ దళారీ వ్యవస్థకు స్వాగతం పలకాలని చూస్తున్నారు. ఒక వేళ ధరణిని తీసివేస్తే మళ్లీ పాతకాలపు రోజులే వస్తాయి. ఒకవైపు భూములను కాపాడుకోవడానికి, మరోవైపు వ్యవసాయం చేయడానికి రైతులు పాట్లుపడాల్సిన పరిస్థితి వస్తుంది. సొంత భూమిని కాపాడుకోవడానికి చేయి తడపడం తప్పదు. కాంగ్రెసోళ్లు చెబుతున్నట్లు పటేల్ , పట్వారీ వ్యవస్థ వస్తే రికార్డులన్నీ అస్తవ్యస్తమవుతాయి. ఒకరి పేరు మీద భూమి, మరొకరి పేర్ల మీదకు మారుతుంది. దళారులదే రాజ్యమవుతుంది. రైతుల మధ్య గొడవలు, ఘర్షణలు మొదలవుతాయి. పోలీసు స్టేషన్, కోర్టుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఎదురవుతుంది. ఇలాంటి పరిస్థితి తేవాలనుకుంటున్న కాంగ్రెస్‌కు ఓటేస్తే మా పరిస్థితి ఏంటని రైతులు ఆందోళన చెందుతున్నారు. కవచంలాంటి ధరణి పోర్టల్‌తో మా భూములకు రక్షణగా నిలిచిన సీఎం కేసీఆర్‌తోనే మేలు చేకూరుతుందని అభిప్రాయపడుతున్నారు. మాయమాటలకు మోసపోమని, ఆగమాగం ఓటేసి కాంగ్రెస్‌ను అధికారంలోకి రానివ్వబోమని స్పష్టం చేస్తున్నారు. ధరణిని తీసుకొచ్చిన సీఎం కేసీఆర్‌నే మళ్లీ సీఎంను చేస్తామని తేల్చిచెబుతున్నారు.

## మంచిగ ఉన్నదాన్ని తీసుడెందుకు..



ఉన్నదాన్ని తీసుడెందుకు. కొత్తదాన్ని పెట్టుడెందుకు. ఇప్పుడు రైతులకు ధరణి మంచిగానే ఉంది కదా. ఎక్కడున్నా మన భూమిని చూసుకోవచ్చు. భూ రికార్డుల్లో కౌలు రైతుల పేరు నమోదు చేస్తే భూ యజమానులకు ఇబ్బందులు వస్తాయి. ధరణితో అందరికీ రైతుబంధు డబ్బులు వస్తున్నాయి. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే ధరణి తీసివేయడం ఖాయం. రైతులందరం కలిసి కేసీఆర్‌ను గెలిపించుకుంటాం.

**- ఎం.స్వామి, యాడారం, రైతు**

## ధరణి పోతే రైతు బతుకులు ఆగమే..



కేసీఆర్ ప్రభుత్వం ధరణి తెచ్చిన తర్వాతనే భూముల విషయయంలో రైతులకు న్యాయం జరిగింది. గతంలో వీఆర్వోలు, వీఆర్ఏల వ్యవస్థతో చాలా ఇబ్బందులు పడ్డాం. ఏడాదికో రికార్డులు మార్చేవారు. గతంలో పట్వార్లు చేసే తప్పులకు రైతులు బలవుతున్నామనే కదా కేసీఆర్ ధరణి తెచ్చింది. ఇప్పుడు దాన్ని తీసేస్తమంటే రైతులం ఊరుకుంటామా? ఓటుతో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్తాం.

**- వి.సీతారాములు,రైతు, యాడారం**

## కేసీఆర్‌ను గెలిపించి.. ధరణిని కాపాడుకుంటాం..



సీఎం కేసీఆర్ తెచ్చిన ధరణి పోర్టల్ రైతుకు ఎంతో సౌకర్యంగా ఉన్నది. రైతుకు తెల్వకుండా అతని భూమి మరొకరికి మార్చే అవకాశమే లేదు. రైతు అనుమతితో మాత్రమే అతని భూమి మరొకరి పేరిట నమోదవుతాయి. ధరణి తీసివేస్తే పట్టాదారుల భూములు ఆగం కావడం తప్పదు. కేసీఆర్‌కు ఓటు వేసి ధరణి కాపాడుకుందాం.

**- మోహన్‌రెడ్డి, రైతు, మాందాపూర్**

## ధరణితోనే రైతులకు మేలు



సీఎం కేసీఆర్ తీసుకువచ్చిన ధరణితోనే రైతులకు మేలు జరుగుతుంది. రైతుల భూములకు రక్షణ ఉన్నది. ధరణిలో ఉన్న రైతు భూముల వివరాల ప్రకారం రైతు బంధు డబ్బులు రైతు ఖాతాలో జమచేస్తుంది. ధరణి తీసివేస్తే రైతు బంధు డబ్బులు ఎలా వస్తాయి. రైతులు ఆగమవుతారు. ధరణి ఉండలాంటే సీఎం కేసీఆర్ ఉండాలి.

**- గెరిగంటి మల్లేశం, రైతు, అంచనూర్**

## ధరణి ఎత్తివేస్తే మళ్లీ గొడవలు..

ధరణి ఎత్తివేస్తే రైతులకు తీరని నష్టం కలుగుతుంది. గతంలో రైతుల భూములకు రక్షణ లేకుండా పోయింది. తెలంగాణ వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ ధరణి తీసుకువచ్చి రైతులకు పట్టాపాసు పుస్తకాలను అందించారు. కాంగ్రెస్ ధరణి ఎత్తివేస్తే రైతుబంధు డబ్బులకు ఇబ్బందులు వస్తాయి. మళ్లీ గొడవలు మొదలవుతాయి. సీఎం కేసీఆర్ ప్రభుత్వం కాకుండా వేరే ఏది వచ్చినా రైతుల బతుకులు ఆగమవుతాయి తప్పా బాగుపడవు.

**- కుర్ల సిద్ధరాములు, రైతు, బీబీపేట్**



## బాధలు తెచ్చుకోం..



ధరణి వచ్చిన తర్వాత రూపాయి ఖర్చులేకుండా రిజిస్ట్రేషన్ అవుతున్నాయి. గతంలో ఈ సౌలత్ ఉండేది కాదు. ధరణి వచ్చిన తర్వాత మోసాలు జరగడంలేదు. ధరణి ఉండాలంటే తప్పనిసరిగా సీఎం కేసీఆర్ ఉండాలి. వేరే ప్రభుత్వం వస్తే మళ్లీ రైతులకు బా ధలు తప్పవు. సీఎం కేసీఆర్ ఉంటేనే రైతులకు మేలు జరుగుతుంది. కాంగ్రెస్ వాళ్లకు అధికారం ఇచ్చి బాధలు కొని తెచ్చుకోవద్దు.

**- పొందుర్తి ఎల్లవ్వ, రైతు, దోమకొండ**

## అధికారుల చుట్టూ తిరుగుడే..



ధరణి తీసివేస్తే అధికారుల చుట్టూ తిరుగుడు తప్పదు. సీఎం కేసీఆర్ తీసుకువచ్చిన ధరణితో రైతుల భూములకు భద్రత వచ్చింది. ధరణి లేకపోతే రైతుబంధు డబ్బులకు ఇబ్బందులు వస్తాయి. తెలంగాణ రాకముందు రెవెన్యూ ఆఫీసుల చుట్టూ తిరిగినా పనులు కాలేదు. ధరణి పోర్టల్‌తో క్షణాల్లో పనులు పూర్తవుతున్నాయి.

**- కొమ్ము రమేశ్, రైతు, అంచనూర్**

## ధరణితో రైతు కంటి నిండా నిద్రపోతుండు..



ధరణితో రైతులు కంటి నిండా నిద్రపోతుండ్రు. అది తీసేస్తే పైరవీకార్లు రాజ్యమేలుతారు. పట్వారీల వ్యవస్థలో రైతులు చెప్పులరిగేలా తిరిగినా పనులు కాకపోయేది. ధరణితో దళారులకు చెక్ పడింది. ధరణితో మన సెల్‌ఫోన్‌లో మన భూముల వివరాలు కనిస్తున్నాయి. ధరణి తీసివేస్తే ఆగమవుతాం.

**- నాగరాజ్, రైతు, యాడారం**